# వర్షాకాలానికి జిహెచ్ఎంసి సన్నద్ధం

హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్
మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వర్షాకాలంలో హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలాతో కలిసి వర్షాకాల సన్నద్ధతపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. నగరంలోని సమస్యాత్మక ప్రాంతాలు, నీటిమునిగే ప్రాంతాల పరిస్థితి, నాలాలు, డ్రైనేజీల పూడికతీత పనుల పురోగతి, భారీ వర్షాల సమయంలో అత్యవసర స్పందన బృందాల సిద్ధత తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ( చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలోని శిథిలావస్థలో ఉన్న, ప్రమాదకర భవనాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా నాలాలు, మురుగు కాలువల పూడికతీత పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం నాలాల పూడికతీత పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. 2016 నుంచే అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పెద్ద భవనాలు, అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీల్లో రెయిన్వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ముందుగా ప్రజలకు అవగాహన కల్పించి, అనంతరం నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిహెచ్ఎంసిలోని వివిధ విభాగాలకు చెందిన 150 మంది అధికారులు ఒక్కో బస్తీ దవాఖానాను సందర్శించి అవసరమైన సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలో 25 లక్షల నుంచి 50 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల సభ్యత్వాన్ని పెంచాలని నిర్ణయించామన్నారు. హైడ్రా, జిహెచ్ఎంసి, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేసి వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నగర అభివృద్ధికి అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ కొనసాగుతోందని, ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్లు బి.సంతోష్, పి. ఉదయ్‌కుమార్, రాధికాగుప్తా, ఎన్.రవికిరణ్, చీఫ్ సిటీప్లానర్ కె.శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, జోనల్ కమిషనర్లు సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, కె.సత్యనారాయణ, అలివేలు మంగతాయారు, చంద్రకళ పాల్గొన్నారు.

## టిజి20పై హైకోర్టులో క్రికెటర్ల పిటిషన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ క్రికెట్ వర్గాల్లో సంచలనం రేపుతున్న పరిణామాలు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) చుట్టూ ముసురుకున్నాయి. ఒకవైపు తెలంగాణ లోకాయుక్త ఆదేశాల మేరకు సిఐడి దర్యాప్తు వేగం పుంజుకోగా, మరోవైపు టిజి20 లీగ్ చట్టబద్ధతపై తెలంగాణ క్రికెటర్లు హైకోర్టును ఆశ్రయించడం హెచ్‌సిఎపై ఒత్తిడిని మరింత పెంచింది. హెచ్‌సిఎపై వచ్చిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఎ) ఫిర్యాదుల ఆధారంగా నమోదైన అంశాలపై సిఐడి దర్యాప్తును నాలుగు వారాల్లో పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గత 15 ఏళ్లలో హెచ్‌సిఎలో రూ.600 కోట్లకు పైగా ఆర్థిక అక్రమాలు జరిగాయని, జిహెచ్ఎంసి పరిధిలోని 18 క్రికెట్ క్లబ్‌లను అక్రమంగా ప్రైవేటు వ్యక్తులకు బదిలీ చేశారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. అలాగే హెచ్‌సిఎ నిధుల నుంచి రూ.69 కోట్లను విశాఖ ఇండస్ట్రీస్‌కు బదిలీ చేసిన వ్యవహారంపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు.ఇదే సమయంలో టిజి20 లీగ్ నిర్వహణకు సంబంధించి మరో వివాదం తెరపైకి వచ్చింది. ఈ రెండు పరిణామాలు హెచ్‌సీఏకు ఇటీవలి కాలంలో ఎదురైన అత్యంత పెద్ద సవాళ్లుగా మారాయి.

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్

స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి సతీష్ కుమార్

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని శుక్రవారం హయత్ నగర్, అబ్దుల్లాపూర్‌మెంట్ మండల తహసీల్దార్‌లకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్వర్ణకార సంఘం రాష్ట్ర క్యాదర్శి రాగిఫణి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్వర్ణకార సంఘం కార్యనిర్వాక కార్యదర్శి చేపూరి యాదగిరిచారి, జిల్లా స్వర్ణకార సంఘం ఇంచార్జి కుందుకూరు ఉదయ్ చారి, హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి తుడిమెళ్ళ ప్రవీణ్ చారి, కొల్లోజు బ్రహ్మచారి, కొండోజు ప్రవీణ్ చారి, రాజముని చారి, ఎర్రవల్లి బాలాచారి పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులపై మహిళ దాడి

పోలీసులకు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు



**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్‌లో భూ వివాదం నేపథ్యంలో రెవెన్యూ అధికారులపై ఓ మహిళ దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ప్రభుత్వ భూమిగా గుర్తించిన స్థలాన్ని స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా విధులు నిర్వహించేందుకు వెళ్లిన అధికారులను అడ్డుకుని దౌర్జన్యానికి పాల్పడినట్లు అధికారులు ఆరోపంచారు. ఈ సంఘటన అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 338లో 1810 గజాల భూమిపై కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ వ్యవహారంపై ఆదిబట్ల పోలీసుల నివేదిక,సిఐ విజ్ఞప్తిని పరిశీలించిన ఆర్డీవో సంబంధిత భూమిని ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌కుమార్,జిపిఒ హన్మంతును ఉన్నతాధికారులు అక్కడికి పంపించారు.అధికారులు వివాదాస్పద భూమి వద్దకు చేరుకున్న సమయంలో అక్కడే ఉన్న ఓ మహిళ వారిని అడ్డుకుంది. మరోవైపు జీపీవో హన్మంతు తనను కులం పేరుతో దూషించారని ఫిర్యాదులో పేర్కొనగా,ఆర్ఐ ప్రేమ్‌కుమార్ తమపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదిబట్ల పోలీసులను ఆశ్రయించారు.

## ప్రహరీగోడ కూల్చడం దుర్మార్గపు చర్య

**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాగన్నగూడలో మహిళా సంఘం భవనానికి చెందిన ప్రహరీ గోడలను ఆదిభట్ల సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం కూల్చివేయడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఈ చర్య చేపట్టారని ఆరోపిస్తూ అధికారుల తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు ఉపయోగపడుతున్న స్థలాన్ని పరిరక్షించాలని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/మియాపూర్:** మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వాసులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీవాసుల సమస్యలను విన్న శ్రీకాంత్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించి విడతల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** మాజీ పిసిసి కార్యదర్శి ఎల్‌బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ తండ్రి ముద్దగౌని యాదయ్య గౌడ్ (83) గురువారం అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వారి నివాసానికి చేరుకుని యాదయ్య భౌతిక దేహాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామ్మోహన్ గౌడ్‌ను పరామర్శించారు. మంత్రితో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి, రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఉన్నా రు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, తీగల కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఎగ్గే మల్లేశం కురుమ, క్యామ మల్లేష్ కురుమ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఇష్టారాజ్యంగా భవన వ్యర్థాలు పారేస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల అక్రమ డంపింగ్‌ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ 626 ప్రకారం, జిహెచ్ఎంసి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) పరిధిలో సి అండ్ డి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలు, రహదారులు, డ్రెయిన్లు, నాలాలు, చెరువులు, ఇతర ప్రజా ప్రదేశాల్లో పారబోసడం పూర్తిగా నిషేధించింది. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం, సి అండ్ డి వ్యర్థాల నిర్లక్ష్య పారవేత వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు డ్రెయిన్లు మూసుకుపోవడం, పట్టణ వరదల ముప్పు అధికమవుతోందని గుర్తించింది. ఈ నేపథ్యంలో 2025 సి అండ్ డి వ్యర్థాల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అన్ని సంబంధిత శాఖలను ఆదేశించింది. ఇకపై నిర్మాణాలు, లేఅవుట్లు, కూల్చివేత అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే వారు వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక, వ్యర్థాల వినియోగ ప్రణాళిక సమర్పించడం తప్పనిసరి. అలాగే అక్రమ డంపింగ్ చేయబోమని హామీ ఇవ్వాల్సి ఉంటుంది. నిబంధనల అమలు లేకుం డా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) జారీ చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 20 వేల చదరపు మీటర్లకు పైబడిన నిర్మాణ ప్రాజెక్టులు, అన్ని రహదారి, మౌలిక వసతుల పనుల్లో ప్రాసెస్ చేసిన సి అండ్ డి వ్యర్థాల వినియోగాన్ని తప్పనిసరి చేసింది. వీటిని సబ్బేస్ లేయర్లు, నాన్‌స్ట్రక్చరల్ కాంక్రీట్, పేవర్ బ్లాకులు, టైల్స్, ల్యాండ్‌స్కేపింగ్ వంటి పనుల్లో వినియోగించాల్సి ఉంటుంది. అన్ని ప్రభుత్వ శాఖలు చేపట్టే రోడ్లు, డ్రెయిన్లు, పైప్లైన్లు, మెట్రో, పారిశ్రామిక ప్రాజెక్టుల్లో సి అండ్ డి వ్యర్థాల అక్రమ పారవేత జరగకుండా కాంట్రాక్టర్ల నుంచి హామీ పత్రాలు తీసుకోవాలి. అధీకృత రీసైక్లింగ్ కేంద్రాలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం తప్పనిసరి. వ్యర్థాల నిర్వహణ ధ్రువీకరణ పత్రం లేకుండా బిల్లుల చెల్లింపులు చేయరాదని ఆదేశాల్లో పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం, ఖర్చుల వసూళ్లు, అక్రమ డంపింగ్‌కు ఉపయోగించిన వాహనాల స్వాధీనం, అనుమతుల నిలుపుదల, కాంట్రాక్టర్లు, ఏజెన్సీలను బ్లాక్లిస్ట్ చేయడం వంటి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం హెచ్చరించింది. అదనంగా, ప్రభుత్వ పనుల్లో కనీసం 10 శాతం నిర్మాణ సామగ్రిని రీసైకిల్ చేసిన సి అండ్ డీ వ్యర్థాలతో తయారైన ఉత్పత్తుల నుంచే వినియోగించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## గుడుంబాపై ఎక్సైజ్ ఉక్కుపాదం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో గుడుంబా నిర్మూలనే లక్ష్యంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దాడులను ముమ్మరం చేసింది. ఈ నెల 12 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా విస్తృత తనిఖీలు చేపడుతోంది. ఎస్టీఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాలు, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో హాట్‌స్పాట్ ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తున్నారు. గోవా, ఢిల్లీ, హర్యానా నుంచి వచ్చే అక్రమ మద్యం రవాణాను అడ్డుకునేందుకు విమానాశ్రయాలు, చెక్‌పోస్టులు, రైళ్లు, ట్రావెల్స్ కేంద్రాల వద్ద తనిఖీలు కట్టుదిట్టం చేశారు.

### ఆరు రోజుల్లో భారీ పట్టివేతలు

ఈ నెల 12 నుంచి 18 వరకు నిర్వహించిన దాడుల్లో మొత్తం 606 కేసులు నమోదు చేయగా, 475 మందిపై కేసులు నమోదు చేశారు. 79 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 2,266 లీటర్ల గుడుంబా, 49,015 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అలాగే 6,092 కిలోల బెల్లం, 310.97 లీటర్ల నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్, 38.56 కిలోల గంజాయి సహా ఇతర మాదక ద్రవ్యాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## ఫాల్కన్ మోసంలో మరో కీలక వ్యక్తి అరెస్ట్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ మోసంలో తెలంగాణ సిఐడి మరో కీలక వ్యక్తి అరెస్ట్ చేసింది. ముంబైకి చెందిన వరల్డ్‌న్ ఈపేమెంట్ గేట్‌వే ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మొహిద్దీన్ (46)ను అరెస్ట్ చేసినట్లు సిఐడి వెల్లడించింది. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ యాప్, వెబ్‌సైట్ ద్వారా ప్రముఖ బహుళజాతి సంస్థల పేర్లతో నకిలీ పెట్టుబడి పథకాలు రూపొందించి, స్వల్పకాలంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి దేశవ్యాప్తంగా 7,056 మంది నుంచి సుమారు రూ.4,215 కోట్లు సేకరించినట్లు దర్యాప్తులో తేలింది. ఇందులో 4,065 మంది బాధితులు రూ.792 కోట్ల మేర మోసపోయినట్లు సిఐడి పేర్కొంది. ఈ వ్యవహారాన్ని క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో నిర్వహించినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), తెలంగాణ డిపాజిటర్ల రక్షణ చట్టం1999 కింద కేసులు నమోదు చేసి అనంతరం సిఐడికి బదిలీ చేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రధాన నిందితుడు, అతని అనుచరులపై అదనపు కేసులు కూడా నమోదయ్యాయి. దర్యాప్తులో షేక్ మొహిద్దీన్ ప్రధాన నిందితుడితో కుమ్మక్కై వరల్డ్‌న్ ఈపేమెంట్ గేట్‌వే ద్వారా చెల్లింపుల సేవలు అందిస్తూ డిపాజిట్ల సేకరణకు సహకరించినట్లు తేలినట్లు సీఐడీ వెల్లడించింది. ఈ మోసపూరిత లావాదేవీల ద్వారా వరల్డ్‌న్ సంస్థకు సుమారు రూ.7.53 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపర్చగా, కోర్టు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. ఇదిలా ఉండగా, అసాధారణ లాభాలు వస్తాయని హామీ ఇచ్చే ఆన్‌లైన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థల చట్టబద్ధత, విశ్వసనీయతను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని తెలంగాణ సిఐడి చీఫ్ చారుసిన్హా ప్రజలకు సూచించారు.

## వృత్తి నైపుణ్యమే అసలైన గుర్తింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశ అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణలో అటవీ అధికారులు తొలి కాపలాదారులని, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యమే వారి అసలైన గుర్తింపని తెలంగాణ ప్రధాన అటవీ సంరక్షణాధికారిణి (హెచ్‌ఓఎఫ్ఎఫ్) డాక్టర్ సి. సువర్ణ పేర్కొన్నారు. దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో 12వ బ్యాచ్ అటవీ క్షేత్రస్థాయి అధికారుల ప్రవేశ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. 18 నెలల పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమంలో ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన 58 మంది శిక్షణార్థులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సి. మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ప్రకృతి సంపదను అందించడంలో అటవీ అధికారుల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. టిఎస్ఎఫ్ఎ డైరెక్టర్ డాక్టర్ ప్రియాంకా వర్గీస్ మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాలను అర్థం చేసుకుంటూ అటవీ సంరక్షణలో ముందుండే సమర్థ అధికారులను తయారు చేయడమే అకాడమీ లక్ష్యమని తెలిపారు. జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సమాజ ఆధారిత అటవీ నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై శిక్షణ అందించనున్నారు.

## పకడ్బందీగా నీట్-2026 పరీక్ష నిర్వహణ

అధికారులకు కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశం



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** నీట్–2026 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21న దేశ వ్యాప్తంగా నిర్వహించే నీట్ 2026 పరీక్షలకు సంబంధించి జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటి పర్యవేక్షణకు ముగ్గురు సిటీ కోఆర్డినేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలన్నింటినీ సంబంధిత తహసీల్దార్లు వ్యక్తిగతంగా సందర్శించి, అక్కడ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పారిశుధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, సిసి కెమెరాలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు కె చంద్రారెడ్డి, డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఐఆర్ ప్రాధాన్యంతో నిర్వహించాలి

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్‌ను అత్యంత ప్రాధాన్యంతో నిర్వహించాలని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్ఐఆర్ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఇఆర్ఒ, ఎఇఆర్‌ఒలు, జోనల్ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు అవుతున్నందున, ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, అభ్యంతరాల పరిష్కారంలో పూర్తి పారదర్శకత పాటించాలని, నిర్లక్ష్యం లేదా తప్పిదాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు.

## ప్రజలకు విశ్వాసం కలిగేలా పనిచేయాలి



ఫ్యూచర్ సిటీ సిపి తరుణ్ జోషి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు. శుక్రవారం ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌ను సిపి సందర్శించి స్టేషన్‌లోని విధులు, శాంతిభద్రతల నిర్వహణ, ప్రజా సేవలకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమై ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, పోలీసుశాఖపై ప్రజలకు విశ్వాసం పెరిగే విధంగా పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల నియంత్రణలో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డిసిపి కె.నారాయణరెడ్డి, ఎసిపి కెవిపి రాజు, ఫార్మా సిటీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా వారసత్వంగా సంక్రమించే వ్యాధి

రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్‌ఒ డాక్టర్ స్వర్ణ కుమారి

**ప్రజాపక్షం/రంగారెడ్డి :** సికిల్ సెల్ అనీమియా అనేది వారసత్వంగా సంక్రమించే రక్త సంబంధిత వ్యాధి అని రంగారెడ్డి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి అన్నారు. శుక్రవారం జాతీయ సికిల్ సెల్ అనీమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి ముఖ్య అతిథిగా హాజరై సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా అనేది వారసత్వంగా సంక్రమించే రక్త సంబంధిత వ్యాధి అని, ముందస్తు నిర్ధారణ మరియు సరైన వైద్య సేవల ద్వారా వ్యాధి ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు.ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వ్యాధి నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలమణి మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా లక్షణాలు,చికిత్స,ఆరోగ్య శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు.ప్రజలు ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న స్క్రీనింగ్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ రాధిక, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలపై దాడులు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా
కార్యదర్శి ఎండి ఫైమీద




**ప్రజాపక్షం/రంగారెడ్డి:** సమాజంలో రోజు రోజుకు మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎండి.ఫైమీద ఆరోపించారు. శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్ 2లోని సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి నవనీత అధ్యక్షతన మహిళా సమాఖ్య మండల నిర్మాణ మహాసభ జరిగింది. మహాసభకు ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎండి ఫైమీద, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫైమీద మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతున్న కాలంలో కూడా మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, ఏ మాత్రం తగ్గట్లేవని, గంజాయి, డ్రగ్స్, మద్యం లాంటి మత్తు పదార్థాలు విచ్చల విడిగా అందుబాటులో ఉన్నంత కాలం మహిళలపై దాడులు ఆగవన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ బిల్లును సాకుగా చూపి చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి నియోజకవర్గాల పునర్విభన బిల్లును పార్లమెంట్‌లో పెట్టిందని ఆరోపించారు. మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి మహిళలకు భారం లేకుండా చేయాలని మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై జరిగిన అత్యాచార, హత్యల దాడుల సంఘటనల్లో నమోదైన కేసులను పెండింగ్‌లో పెట్టకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ సోషల్ మీడియాలో మహిళలను అసభ్యకరంగా ట్రోల్ చేస్తున్నారని, అలాంటి వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి వారికీ చట్టపరమైన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాటి అరుణ, పబ్బతి లక్ష్మణ్, కేతారాజు నర్సింహా, సుజాత, దేవమ్మ, చందన, కవిత, ముత్యాల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను తనిఖీ చేసిన ఎంఎంసి కమిషనర్

**ప్రజాపక్షం/చర్లపల్లిః** వర్షపు నీటిని సులభంగా మళ్లించడానికి ముప్పును నివారించడానికి బాక్స్ డ్రైయిన్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ రాంపల్లి తదితర ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచి పోయే ప్రాంతాలను విస్తృతంగా తనిఖీ చేసి కొనసాగుతున్న వర్షపునీటి నిర్వహణ పనుల పురోగతిని సమీక్షించారు. వర్షపు సమయంలో ముంపునీరు రోడ్లపై నిల్వకుండా బాక్స్ డ్రైయిన్ నిర్మాణాలను వేగవంతం చేయాలని హెచ్‌ఎండిఏ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ డిసి వాణి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నా రు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/శామీర్‌పేటః** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని భావితరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందించాలని అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటి 9వ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా మొక్కలు నాటాలని వాటి సంరక్షణపై దృష్టి పెట్టాలని అన్నారు. పర్యావరణ సమతుల్యం చేయడానికి మొక్కలు దోహదపడతాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు యూనియన్ పెన్షన్ ప్యాకేజీ వర్తింపుకు వినతి

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** సింగరేణి రాటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా మేడిపల్లి శాఖ మేనేజర్‌కు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్,సభ్యులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ ప్రస్తుతం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల్లో పెద్ద సంఖ్యలో యూనియన్ బ్యాంకులోనే పెన్షన్ ఖాతాలు నిర్వహిస్తున్నారని వారు ఎన్నో సంవత్సరాలుగా బ్యాంకుకు విశ్వసనీయ ఖాతాదారులుగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు.ఇతర పెన్షనర్లకు అందిస్తున్న యూనియన్ సన్మాన్ ప్యాకేజ్‌ను సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయడం న్యాయసమ్మతమని విజ్ఞప్తి చేశారు.

## నూతన ఎస్‌హెచ్‌ఒగా ఇన్‌స్పెక్టర్ ఎ.వెంకటయ్య




**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** నేరేడ్‌మెట్ నూతన స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఇన్‌స్పెక్టర్ ఏ.వెంకటయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా భద్రతకోసం సమర్థవంతంగా సిబ్బంది, ప్రజల సహకారంతో పనిచేస్తానన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఇన్‌స్పెక్టర్ గురువయ్య

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** లోక్ అదాలత్‌ను కక్షిదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీనోమ్‌వ్యాలీ ఇన్స్‌పెక్టర్ గురువయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు అనగా (శనివారం) రోజున మేడ్చల్ కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తారని ఇన్స్‌పెక్టర్ చెప్పారు. కక్షిదారులకు సంబంధించిన సివిల్ కేసులు, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రుణాల వివాదాల లాంటి కేసులను రాజీ ద్వార ఇతర వివాదాలను త్వరితగతిన సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. చిన్న చిన్న తగాదాల నేపథ్యంలో నమోదైన కేసులు రాజీకి అవకాశం ఉన్న కేసులు, ఇతర కేసుల్లో ఇరుపక్షాలు మేడ్చల్ కోర్టుకు వచ్చి పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్స్‌పెక్టర్ గురువయ్య ఆ ప్రకటనలో కోరారు.

## నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాల పంపిణీ

### విద్యాభివృద్ధికి గ్రామ సర్పంచ్ అనంతగిరిపల్లి ప్రభాకర్ కృషి

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** నవాబుపేట మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అనంతగిరిపల్లి ప్రభాకర్ విద్యార్థులకు స్వయంగా నోట్‌బుక్స్, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ ప్రభాకర్ విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పంచాయతీ కార్యదర్శి భానుప్రియ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


### ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల

# ఫీజులను నియంత్రించాలి

### డిఇఒ కార్యాలయం ఎదుట ఎఐఎస్‌ఎఫ్ భారీ ధర్నా



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేస్తూ ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలంటూ జిల్లా డిఇఒ కార్యాలయం ఎదుట శుక్రవారం ఎఐఎస్‌ఎఫ్ భారీ ధర్నా నిర్వహించింది. అనంతరం జిల్లా అడిషనల్ డైరెక్టర్‌ను కల్సి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఉమ్మడి రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి ఉమామహేష్‌లు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లాలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యా వ్యవస్థను వ్యాపారంగా కొనసాగిస్తున్నారన్నారు. ప్రయివేట్ యాజమాన్యాల ఫీజుల పెంపుదలకు అడ్డూఅదుపూ లేకుండా పోవ టం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా సంవత్సరం వస్తోందంటేనే బెంబేలెత్తిపోతున్నారన్నారు. బోధనా ఫీజులతో పాటు తమవద్దే పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫారాల



వంటివి కొనుగోలు చేయాలంటూ నిర్బంధంగా ఒత్తిడి తెస్తూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు శ్రీకాంత్, కృష్ణ, వంశీ, సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు వినతి

### సంతకాల సేకరణ పత్రాలతో కలెక్టర్‌ను కల్సిన జెఏసి



**ప్రజాపక్షం/జవహర్‌నగర్:** స్థానికుల అవసరాలు, ప్రజల చిరకాల కోరిక మేరకు జవహర్‌నగర్‌లోని గబ్బిలాల్‌పేట ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల విషయంలో ఇకనైనా ఏర్పాటు చేయాలంటూ గబ్బిలాల్‌పేట ప్రభుత్వ పాఠశాల పోరాట కమిటి (జెఏసి) జిల్లా కలెక్టర్ మనుచౌదరిని శుక్రవారం కల్సి వినతి పత్రం సమర్పించారు. గత పది రోజులుగా స్థానికుల మద్దతుతో తాము చేస్తున్న పోరాటాన్ని గుర్తించాలంటూ తాము నిర్వహించిన మానవహారాలు, 6000 మందికి పైగా ప్రజలతో చేసిన సంతకాల సేకరణ పత్రాలను ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు అందచేసారు. జెఏసి కన్వీనర్ తోటపల్లి శంకర్, కోకన్వీనర్ ఎ. నరసింహగౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, గిరిజన తెలంగాణా సమైక్యకు చెందిన వి.స్వరూప నాయక్, షేక్ షావలి, కొండలు ముదిరాజ్, శ్యాం, ప్రవీణ్, అల్లూరి సావిత్రి, జయసుధ, సూర వెంకటయ్య, సునీల్, రషీద్ తదితరులు కలెక్టర్‌ను కల్సిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ గబ్బిలాల్‌పేట పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల లేకపోవటం వల్ల ఇక్కడ పేద ప్రజల పిల్లలు దూరప్రాంతాలకు వెళ్లవలసి వస్తోందన్నా రు. దీంతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమయానికి పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు జాప్యం లేకుండా అందిస్తూ పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు.

## సమర్థవంతంగా 'సర్' నిర్వహణకు ఏర్పాట్లు



**ప్రజాపక్షం/వికారాబాద్ :** ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటచారి తెలిపారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 25నుండి నిర్వహించే ఇంటింటి సర్వేకు సంబంధించిన జిల్లా వ్యాప్తంగా 1133 మంది బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

ఇప్పటివరకు ఎస్ఐఆర్ ప్రక్రియపై నియోజకవర్గ, జిల్లాస్థాయి రాజకీయ పార్టీలప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఫోటోలు, మినిట్స్ నోట్‌చేసుకోవడం జరిగిందన్నారు. పూర్తి స్థాయి ఏజెంట్లను నియామకంపై వివరిస్తామని ఆయన తెలిపారు. జిల్లా కు సరఫరా చేసిన బిఎల్‌ఓకిట్లు, ప్రచారసామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి స్వర్ణలత,హెచ్ విభాగం అధికారి నేమత్‌హలీ, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

### మున్సిపల్ సాధారణ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జాం రవి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మున్సిపల్‌లోని అన్ని వార్డుల్లో కనీస మౌళిక వసతులు కల్పించుటకు కృషి చేస్తానని మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలోని హాల్‌లో సాధారణ సమావేశాన్ని చైర్మన్ జాం రవి అధ్యక్షతన నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారు లు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి వార్డులో వీధి దీపాలు, స్వచ్ఛమైన తాగునీరు, డ్రైనేజిల పరిశుభ్రత లాంటి అంశాలపై అధికారులు దృష్టిసారిం చి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సాధారణ నిధుల నుంచి మున్సిపల్‌లోని ప్రతి వార్డుకు రూ. 5 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. మొదటి విడతలో బాగంగా రూ. 2.50 లక్షలతో పలు అభివృ ద్ధి కార్యక్రమాలను చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, వైస్ చైర్ పర్సన్ శశిరేఖ, ఆర్‌ఓ హర్షద్, కౌన్సిలర్లు, మేనేజర్ ఉష, టిపిఒ మహేష్ చంద్రకాంత్, ఆర్‌ఐలు, డిఇఇ స్ఫూర్తి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్, ఎటిపిఒ, తదితరులు పాల్గొన్నారు.

**చిన్నారులకు అక్షరాభ్యాసం :** మూడుచింతలపల్లి మున్సిపల్‌లో అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు మున్సిపల్ చైర్మన్ జాం రవి పండగ వాతావరణం లో అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారుల తల్లిదండ్రులతో కలిసి



ఓనమాలతో అక్షరభ్యాసానికి శ్రీకారం చుట్టారు. అనంతరం చైర్మన్ జాం రవి మాట్లాడుతూ చిన్నారుల విద్య కు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాలతోనే సాధ్యమని అన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు

### రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** రాజేంద్రనగర్ సమీపంలోని కాటేదాన్‌లో ఈ నెల 23,24 తేదీలలో తలపెట్టిన తెలంగాణా రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ 4వ మహాసభలను విజయవంతం చేయాలని కాప్రా విభాగం కోరింది. ఈ మేరకు శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఏఐటియుసి అనుబంధ సంస్థగా యూనియన్ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇంత వరకు ఆ దిశగా ఎలాంటి ముందడుగు వేయలేదన్నారు. పర్మినెంట్ చేసేవరకు కనీస వేతనంగా నెల వేతనం రూ.26 వేలు ఇవ్వటంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక మహాసభల్లో తీర్మానిస్తారన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

### మండల వైద్యాధికారి రోహిత్

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్ సూచించారు. శుక్రవారం నవాబుపేట మండలంలోని ఎత్‌రాజ్‌పల్లి గ్రామంలో పలు ఇండ్ల పరిసరాలను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో కలుషిత నీరు, పరిసరా ల అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు, విరేచనాలు వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా మరిగించిన లేదా



శుద్ధిచేసిన తాగునీటినే ఉపయోగించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవ డం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. జ్వరం, తలనొప్పి, వాంతు లు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని మండల వైద్యాధికారి రోహిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా కాంగ్రెస్ సర్కార్

**ప్రజాపక్షం/తాండూరుః** ఆదలో ఉన్న ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన తాండూరు నియోజకవర్గంలో అన్ని మండాలకు చెందిన ఆనారోగ్యంతో బాదపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పోందుతున్న 94మందికి సీఎం రిలీఫ్ పండ్ కింద రూ.33లక్షల చెక్కులను ఎంఎల్‌ఎ లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ నిరుదేలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేస్తున్నారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆపదలో ఆసరగా నిలుస్తుందన్నారు. ఎవ్వరు అధైర్యపండకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ నీరాజబాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ నర్సిములు, సీనియర్ నాయకులు కరణం పురుషోత్తమ్‌రావు, డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, పట్టణ పార్టీ అద్యక్షులు బాతుల నాగు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా యువనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు


మూడుచింతలపల్లి మున్సిపల్‌లో


లియాబాద్ మున్సిపాలిటిలో


దేవరయాంజాల్‌లో


చర్లపల్లిలో


కొల్తూర్‌లో

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరిలో/శామీర్‌పేట :** లోకసభ ప్రతిపక్ష నేత, ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ కార్యకర్తలందరూ ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపిచ్చారు. మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలో కాంగ్రెస్ నేతలు చేపట్టిన పండ్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డితో కల్సి ఆయన పాల్గొన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఉమ్మడి శామీర్‌పేట మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మూడుచింతలపల్లి మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహయాదవ్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్‌చేసి పటాకులు పేల్చి ఘనంగా జరుపుకున్నారు. అలియాబాద్ మున్సిపాలిటిలో కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి విచ్చేసి కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

**కొల్తూర్‌లో:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. శామీర్‌పేట డివిజన్‌లో శామీర్‌పేట, తూంకుంట, దేవరయాంజాల్, బొమ్మరాశిపేట, బాబాగూడ, ఉప్పర్ పల్లి, పోతాయిపల్లి, సింగాయిపల్లి, మందాయిపల్లి, అంతాయిపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు 2 వేల అరటిపండ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.

**నాగారంలో :** నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కార్యాలయం వద్ద కట్‌చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు.

**కుత్బుల్లాపూర్‌లో :** షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**ఘట్‌కేసర్‌లోః** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘట్‌కేసర్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు.మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, తది తరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగురి మచ్చేందర్ రెడ్డి, కీసర గుట్ట డైరెక్టర్ సగ్గు అనితశ్రీనివాస్, మెరుగు నరేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నా రు.

**జవహర్‌నగర్‌లో:** జవహర్‌నగర్‌లో శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకొంటూ ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెపల్లి సదానంద్, మాజీ మేయర్ శాంతి కోటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


కుత్బుల్లాపూర్‌లో



ఘట్‌కేసర్‌లో


తాండూరులో

## ఆరోగ్య సమస్యలపై మహిళలకు అవగాహన



**ప్రజాపక్షం/నల్లకుంట:** మహిళల ఆరోగ్య సమస్యలపై స్ఫూర్తి భవన్ ఇనిస్టిట్యూట్‌లో అవగాహన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సాయికిరణ్ ద్వారకానాథ్ శేఖర్ మహిళల ఆరోగ్య సమస్యలపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు అడిగిన వివిధ రకాల ఆరోగ్య సంబంధిత వ్యాధులపై డాక్టర్ వారికి సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికిరణ్‌ను అనంతచారి శాలువా మెమెంటో బహూకరించి సన్మానించారు. కార్యక్రమంలో ఎం.మధుసూదన్ యాదవ్, విజయ్‌రంగా, శిరీష, శ్రీనివాస్, మోహన్‌నాయుడు, లక్ష్మి దుర్గ, అరుణ, మురళియాదవ్, సునీల్, లక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

## ఇకెవైసి ప్రత్యేక శిబిరం ఏర్పాటు




**ప్రజాపక్షం/అంబర్‌పేట్:** పౌరసరఫరాల శాఖ అంబర్‌పేట్ సర్కిల్ పరిధి లో ఉన్న ఆహార భద్రత కార్డుదారులు(రేషన్ కార్డు దారులు) తప్పనిసరిగా ఇకెవైసి చేసుకోవాలని ఏఎస్ఓ డి.దీప్తి కోరారు. శుక్రవారం ఆమె మీడియా తో మాట్లాడుతూ, ఇప్పటివరకు ఇంకా ఎవరైనా ఈ కేవైసీ చేసుకోలేక పోతే వారికోసం బాగ్‌లింగంపల్లిలోని ఎఎస్ఓ కార్యాలయంలో ఈనెల 20వ తేదీ శనివారం నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గం టల వరకు ఈ శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. ఇకెవైసి చేసుకొ ని కార్డుదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందవని పేర్కొన్నారు.

## సివరేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/అంబర్‌పేట్:** రూ.5 లక్షల వ్యయంతో డివిజన్ చెన్నారెడ్డినగర్ సిబ్లాక్‌లో ఏర్పాటు చేస్తున్న నూతన సివరేజీ పైప్‌లైన్ పనులను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్‌లు చెన్నారెడ్డి నగర్ సిబ్లాక్‌లో పర్యటించి స్థానికంగా నెలకొన్న విద్యుత్ దీపాల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జలమండలి జిఎం శ్రీధర్‌రెడ్డి, డీజీఎం కృష్ణ, ఏఈ ప్రదీప్‌కుమార్, వర్క్ఇన్‌స్పెక్టర్ రమేష్, సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ 'గుళ్ళపల్లి'కి అవార్డు



**ప్రజాపక్షం/బంజారాహిల్స్:** ఆరోగ్య రంగంలో అందించిన అసమాన సేవలకు గుర్తింపుగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వ్యవస్థాపకుడు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావుకు ప్రతిష్టాత్మక 'సంతోక్బా హ్యూమానిటేరియన్ అవార్డు 2026' ప్రదానం చేశారు. రామకృష్ణ నాలెడ్జ్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని గుజరాత్‌లో జరిగిన ఒక వేడుకలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ, కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రావు మాట్లాడుతూ, వ్యక్తిగతంగా నేను నమ్మిన కరుణ, సేవ, ప్రజల జీవితాలను మెరుగుపరచాలనే నిబద్ధతకు ప్రతీకగా నిలిచే ఈ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.

## బిఆర్ఎస్ నేతల పర్యటన



**ప్రజాపక్షం/పంజాగుట్ట:** ప్రజాసమస్యల పరిష్కారం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ మహేష్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బొంగుల బస్తీలో పర్యటించారు. కాంట్రాక్టర్ సరైన ప్రణాళిక లేకుండా రోడ్లను తవ్వడం వల్ల తాగునీటి పైప్‌లైన్లు, డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పూర్తిగా దెబ్బతిన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ ఎఇలు కౌశిక్, భరత్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడి, పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని కోరారు. పర్యటనలో స్థానిక నాయకులు మధుకర్ యాదవ్, మనోహర్, బాబు, రాజుయాదవ్, సాద్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆక్స్‌ఫర్డ్'లో ప్రత్యేక యోగా కార్యక్రమం



**ప్రజాపక్షం / హిమాయత్‌నగర్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణలో స్కూల్ ప్రధాన సంరక్షకులు ఎం.వేదకుమార్, డైరెక్టర్ ప్రార్థనా మణికొండ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ప్రముఖ యోగా గురువు రాంబాబు విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కొరకు అవగాహన తెస్తూ, ప్రాణాయామ సాధనను ప్రోత్సహించారు. మానసిక ప్రశాంతత, శారీరక ధృడత్వానికి, ఆధ్యాత్మికత యోగాతోనే సాధ్యమని, ప్రతి ఒక్క విద్యార్థి యోగా సాధన చేయాలని వేదకుమార్ సూచించారు.


### రోడ్డు ప్రమాదాల పర్యవేక్షణకు

# ప్రత్యేక శిక్షణ పూర్తి




**ప్రజాపక్షం/హైదరాబాద్:** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణలో మరింత సమర్థవంతమైన సేవలు అందించే లక్ష్యంతో హైదరాబాద్ సిటీ పోలీసులకు తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రత్యేక శిక్షణ అందించింది. సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (సిఎఆర్) విభాగానికి చెందిన 24 మంది కానిస్టేబుళ్లు 10 రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులకు తక్షణ సహాయం అందించడం, ప్రమాదాలపై సమర్థవంతమైన పర్యవేక్షణ నిర్వహించడం, ట్రాఫిక్ నియంత్రణను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా తెలంగాణ పోలీస్ అకాడమీ (టిజిపిఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ (ఆర్‌టిఎ) మానిటరింగ్ సెల్ స్పెషలైజ్డ్ ట్రైనింగ్ మాడ్యూల్' శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. జూన్ 8 నుంచి 19 వరకు జరిగిన ఈ శిక్షణలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (సిఎఆర్) విభాగంలోని 24 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రమాద స్థలాల నిర్వహణ, కేసు నమోదు నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు అనుసరించాల్సిన విధానాలు, సాక్ష్యాధారాల సేకరణ, ఫోరెన్సిక్ పరీక్షలు, బాధితులకు రక్షణ, అత్యవసర వైద్య సహాయం, డాక్యుమెంటేషన్ తదితర అంశాలపై సైద్ధాంతిక, ప్రాయోగిక శిక్షణ అందించారు. అలాగే మోటార్ వాహనాల చట్టం, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు, తెలంగాణ పోలీస్ శాఖ వినియోగిస్తున్న టీఎస్ యాప్స్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ విధానాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు.డిఎస్‌పి స్థాయి అధికారులు, న్యాయ నిపుణులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఫోరెన్సిక్ మరియు వైద్య నిపుణులు శిక్షణ ఇచ్చారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఐపీఎస్ ప్రత్యేక చొరవతో నిర్వహించిన ఈ కోర్సుకు సీనియర్ డిఎస్‌పి సతీష్ కుమార్ కోర్సు డైరెక్టర్‌గా, డిఎస్‌పి పి. జ్ఞానేంద్ర రెడ్డి కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని శిక్షణ ద్వారా సిబ్బంది పొందిన నైపుణ్యాలు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన 24 మంది పోలీసు సిబ్బందికి ధృవపత్రాలు అందజేసి అభినందించారు.

## ఎన్‌డిఎ పాలనలో అధికార దుర్వినియోగం




### ఆళ్ల రామకృష్ణ విమర్శ

**ప్రజాపక్షం / హైదరాబాద్:** బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో అధికార దుర్వినియోగం, అవినీతిమయం, అప్రజాస్వామికం, అధిక ధరలు తాండవిస్తూ దేశాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఒబిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యాన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆళ్ల రామకృష్ణతో పాటు బిసి సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు, మాజీ ఎంపి హనుమంతరావు, పార్టీ నేతలు దొమ్మాట వెంకటేష్, పోలగాని వెంకిగౌడ్ తదితరులు భారీ కేక్‌ను కట్ చేశారు. ఆళ్ల రామకృష్ణకు పిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ కేక్ తినిపించారు. అనంతరం 'భారతదేశ ఆశాజ్యోతి రాహుల్‌గాంధీ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ అసేతు హిమాచలం జోడోయాత్రతో భారతీయులు ఒక్కటే అనే భావన తీసుకొచ్చిన మహా నేత రాహుల్‌గాంధీ అని కొనియాడారు. కేంద్రం మెడలు వచ్చి దేశవ్యాప్త కులగణనకు శ్రీకారం చుట్టడానికి కారకుడైన రాహుల్‌గాంధీ బలహీనవర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు.

# హైదరాబాద్‌లో కల్తీ కేటుగాళ్లు

### అప్రమత్తం కాకుంటే అంతే సంగతులు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఒకప్పుడు రుచులకు, నాణ్యతకు గుర్తింపుగా నిలిచిన హైదరాబాద్ నగరంలో ఇప్పుడు కల్తీ వ్యాపారాల ముప్పు రోజు రోజుకూ పెరుగుతోంది. పాలు, నెయ్యి, మసాలా దినుసులు, వంట నూనెలు, మాంసాహార పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్ స్వీట్లు, కూల్ డ్రింక్స్.. ఇలా ప్రజలు నిత్యం వినియోగించే అనేక వస్తువులు కల్తీ బారిన పడుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.తాజాగా చార్మినార్ న్యూ లాడ్ బజార్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న ఫాస్ట్ ఫుడ్ గోడౌన్‌పై హెచ్‌ఫాస్ట్, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 110 కిలోల సిద్ధంగా ఉంచిన ఫ్రైడ్ చికెన్, మళ్లీ మళ్లీ ఉపయోగించిన వంట నూనె, నిషేధిత రంగు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండా అత్యంత అపరిశుభ్ర పరిస్థితుల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.అయితే ఇది ఒక్క ఘటన మాత్రమే కాదు. ఇటీవల నగరంలో కల్తీ పాలు, నకిలీ నెయ్యి, కల్తీ మసాలాలు, గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయాలు, నాణ్యత లేని వంట నూనెల వినియోగం వంటి ఘటనలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. లాభాల కోసం కొందరు వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.కల్తీ ఆహార పదార్థాల కారణంగా ఫుడ్ పాయిజనింగ్, జీర్ణాశయ సమస్యలు, కాలేయ వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిపై దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉన్నప్పటికీ, కల్తీ ముఠాలు మాత్రం చట్టాలను సవాల్ చేస్తూ తమ దందాను కొనసాగిస్తున్నాయి. అందువల్ల కేవలం దాడులు చేసి సరిపెట్టకుండా, కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లైసెన్సులు రద్దు చేయడం, భారీ జరిమానాలు విధించడం, అవసరమైతే పిడి చట్టం వంటి కఠిన నిబంధనల కింద కేసులు నమోదు చేసి ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేస్తున్నారు.'రుచికోసం కొనుగోలు చేస్తున్న ఆహారం ప్రాణాలపై ముప్పుగా మారకూడదు. కల్తీ రహిత హైదరాబాద్ కోసం ప్రభుత్వం, పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో నిరంతర నిఘా కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది' అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## కావాలనే విద్యుత్ ఎఇ రామకృష్ణారెడ్డిని ఇరికించారు?

### సెల్ కాల్‌డేటాతోనే నిజాలు వెలుగులోకి

**ప్రజాపక్షం/హైదరాబాద్ సిటీ:** ఏసిబికి చిక్కిన విద్యుత్ ఏఇ రామకృష్ణారెడ్డి వ్యవహారం ఇప్పుడు ఎస్‌పిడిసిఎల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఆయన ఏసీబీకి చిక్కడంతో ఎవరి మూలంగా ఆయన బలైపోయారు? అనేది చర్చనీయాంశంగా మారింది. నెల 12న అర్థరాత్రి ఓ యువకుడు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో స్తంభం విరిగిపోవడం.. పోలీసు కేసు వద్దంటూ పెద్దలు మధ్యవర్తులుగా వచ్చి జరిగిన నష్టాన్ని కాంట్రాక్టర్‌కు ఇస్తామని చెప్పి.. తీరా బలవంతంగా ఏఇకి డబ్బులు ఇచ్చారని.. ముందస్తుగా ప్రణాళికతోనే ఏసిబికి ఫిర్యాదు చేసి పట్టించారని విద్యుత్ విభాగంలో చర్చించుకుంటున్నారు. సహజంగానే విద్యుత్ శాఖ అంటే అవినీతికి ఆస్కారముండే శాఖ అన్నది వాస్తవం. కానీ నీతివంతులైన అధికారులు కూడా ఉన్నారనేది మరిచిపోరాదు అనేది కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీలో నిర్ణయించిన డబ్బులను బాధితుడు ఏఈకి ఇవ్వడానికి వచ్చిన సమయంలో ఏఈ బొల్లారం ప్రాంత నాయకుడికి ఫోన్ చేసి డబ్బులు తనకు ఎందుకు ఇస్తున్నారు.. కాంట్రాక్టర్‌కే ఇవ్వాలని సూచించారని.. అయితే దగ్గరే పెట్టుకోండి తర్వాత ఇద్దామని చెప్పడంతో సదరు నాయకుని మాటకు గౌరవం ఇచ్చి వాటిని రామకృష్ణారెడ్డి తీసుకోవడం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఏదేమైనా ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న పంచాయతీ పెద్దమనుషులు, విద్యుత్ విభాగం ఉద్యోగులు అందరి సెల్‌ఫోన్ కాల్‌డేటా వెలికితీస్తే అసలు వ్యవహారం వెలుగులోకి వస్తుందని ఎస్‌పిడిసిఎల్ ఉద్యోగులు సైతం పేర్కొంటున్నారు.



*అరుంధతి నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పిల్లలకు అందుతున్న నాణ్యమైన ఆహారం, విద్యాబోధన, అమలు చేస్తున్న మెనూను పిల్లలను అడిగి తెలుసుకున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల*

## ఎస్ఐఆర్‌పై బిఎల్‌ఎలకు శిక్షణ



**ప్రజాపక్షం/జూబ్లీహిల్స్:** జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ కార్యక్రమంపై జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నియమించిన బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ఎ)కు సిద్ధార్థనగర్ కమ్యూనిటీ హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి మాగంటి సునీత హాజరై మార్గనిర్దేశం చేశారు.

## ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి

### ఎం.దశరథ్ నాయక్ విజ్ఞప్తి

**ప్రజాపక్షం / హిమాయత్‌నగర్ :** వర్షాకాలం దృష్ట్యా హైదరాబాద్ మహానగరం, జిల్లా, పట్టణ కేంద్రాల కాలనీల్లో ఇంకుడు గుంతల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించాలని లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఎం.దశరథ్ నాయక్ కోరారు. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఆయన మాట్లాడారు. భూభాగంలో నీటి శాతం పెరగాలంటే, భవిష్యత్తులో నీటి కష్టాలు రాకుండా ఉండాలంటే ఇంకుడు గుంతల నిర్మాణం అవశ్యమన్నారు. ఇంకుడు గుంతల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టడం వల్ల భూమిలో నీటి శాతం పెంచవచ్చన్నారు. బోరు బావుల పక్కన, పొలాల్లో రైతులు ఇంకుడు గుంతలు నిర్మిస్తే, సాగుకు నీటి కష్టాలు రావని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతల ప్రయోజనాలను తెలియజేసి, వాటిని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి వేడుకొన్నారు.

## జిటిఎస్ ఆలయ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/వెంగళరావునగర్:** జిటిఎస్ కాలనీలోని వీరాంజనేయ, భవాని శంకర, అయ్యప్ప స్వామి, సాయిబాబా దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గత 80 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించగా మొత్తం రూ.1,37,736 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గుమ్మడిదల సుధాకర్ తెలిపారు. హుండీ లెక్కింపు ప్రక్రియను సూపర్వైజర్ ఈవో కె.చంద్రకళ పర్యవేక్షించారు.

## 110 కిలోల చికెన్ పకోడి స్వాధీనం



**ప్రజాపక్షం/చార్మినార్:** ఎటువంటి అనుమతులు లేకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారాన్ని అందిస్తున్న ఫాస్ట్‌ఫుడ్ గోదాముపై దాడి చేసిన హెచ్‌ఫాస్ట్ బృందం 110 కిలోల చికెన్ పకోడీ, 90 కిలోల నూనెతో పాటు కృత్రిమ ఆహార రసాయన రంగులను స్వాధీనం చేసుకోవడం జరిడింది. ఆహార కల్తీ, అసురక్షిత ఆహార పద్ధతులపై నిరంతర నిఘాలో భాగంగా హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌తో కలిసి పంచ్ మొహల్లా, న్యూలాడ్‌బజార్‌లోని మెసర్స్ అల్ అక్బర్ ఫాస్ట్‌ఫుడ్ అండ్ గోడౌన్ ప్రాంగణాన్ని తనిఖీ చేసింది. తనిఖీలో ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే విధంగా అత్యంత అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఆహార పదార్థాలను తయారు చేయడం, నిల్వ చేయడం జరుగుతున్నట్లు గుర్తించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండా నిర్వహించడం, నిషేధిత, కృత్రిమ ఆహార రంగులను ఉపయోగించడం, పాడైపోయిన, ప్రమాదకరమైన వంట నూనెను పదే పదే ఉపయోగించడం, నీటి విశ్లేషణ ధృవీకరణ నాణ్యత నియంత్రణ చర్యలు లేకపోవడం, విపరీతమైన అపరిశుభ్ర వాతావరణం, కీటకాల నియంత్రణ లేకపోవడం తదితరాలను అధికారులు గుర్తించారు.

## రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వెంగళరావునగర్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మధురానగర్‌లోని స్టేట్ హోం బాలసదనంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి అధ్యక్షత వహించారు. ఇదిలాఉండగా.. ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ డా.పివి రవిశేఖర్‌రెడ్డి వెంగళరావునగర్ కాలనీలో నిర్వహించిన రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు.

## బాస్కెట్‌బాల్ లీగ్ ప్రారంభం




**ప్రజాపక్షం/యూసుఫ్‌గూడ:** ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు తొలి ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్ తెలంగాణ జూనియర్ లీగ్‌ను మెట్రోపాలిటన్ ఏరియా, ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం యూసుఫ్‌గూడలోని విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.పృథ్వీశ్వర్‌రెడ్డి, ఖజాంచి ఎన్.చంద్రశేఖర్, టిబిఎ చైర్మన్ మసూద్ బిన్ అహ్మద్ జాకిర్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఫలక్‌నుమా:** సమస్యల పరిష్కారంలో విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డివైఎఫ్ఐ మండిపడింది. ఈ మేరకు ఫలక్‌నుమా గర్ల్స్ కాలేజీలోనెలకొన్న సమస్యను వెలుగులోకి తీసుకువచ్చేందుకు డివైఎఫ్ఐ సర్వే నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, సుభాన్, మహమ్మద్, వినోద, డివైఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బూత్ కమిటీలు




**ప్రజాపక్షం/గోషామహల్:** నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే దిశగా గోషామహల్ బిఆర్ఎస్ నేతలు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే నియోజకవర్గంలోని 235 బూత్‌లకు సంబంధించి బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తూ.. ఒక్కో బూత్‌కు ఇద్దరు చొప్పున మొత్తం 470 మంది కార్యకర్తలను నియమించారు. ఈ ప్రక్రియను నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్‌వి మహేందర్‌కుమార్ నేతృత్వంలో పూర్తి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు జి.నాగేందర్‌గౌడ్, యాదగిరి, మహ్మద్ ఈసా, సునీల్‌సింగ్, బాల్‌ముకుంద్, శైలేష్, వినోద్ భాయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటీరియర్ డిజైన్ షో ప్రారంభం

**ప్రజాపక్షం/బంజారాహిల్స్:** ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్, నిర్మాణ రంగాలలో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక ద్వైవార్షిక ప్రదర్శన 'ఐఐఐడీ షోకేస్ ఇన్‌సైడర్ ఎక్స్ ప్రారంభమయ్యింది. ఆర్కిటెక్టర్స్, ఇంటీరియర్ డిజైనర్లు, డెవలపర్లు, బిల్డర్లు, ఇళ్ల యజమానులకు షో ఒక అవగాహనను అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు

రూ.87 కోట్ల విలువైన సిఆర్ఎఫ్ రోడ్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి :** తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో చేపట్టిన, పూర్తయిన సుమారు రూ.87 కోట్ల విలువైన సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ఎఫ్) రోడ్ల పనులకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామానికి వివిధ ప్రాంతాలతో మెరుగైన రహదారి అనుసంధానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ నుండి సుమారు రూ.100 కోట్ల వ్యయంతో పలు రహదారి నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. కొంగర,రావిరాల,శ్రీశైలం రోడ్డు, రాచులూర్, అవరమియగూడెం, జబార్‌గూడ, ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడెం, చర్లపటేల్‌గూడెం, ఇబ్రహీంపట్నం రోడ్డు, గుమ్మడవెల్లి, మీర్‌ఖాన్‌పేట, కుర్మిద్ధ తదితర ప్రాంతాలకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా మాదాపూర్, బేగంపేట్ ప్రాంతాలతో కూడా కనెక్టివిటీ పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతం పట్టణీకరణ దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని,ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల్లో భాగంగా తెలంగాణకు మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రతిపాదించబడినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. హైదరాబాద్–పూణే, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ల ఏర్పాటుకు ప్రాథమిక అంచనా వ్యయం సుమారు రూ.5 లక్షల కోట్లు కాగా,భూసేకరణ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇది రూ.10 లక్షల కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్లకు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నాయని,సర్వే,డిపిఆర్ పూర్తైన వెంటనే టెండర్ల ప్రక్రియ చేపట్టి పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల మరో రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా కూడా ఆలోచనలు జరుగుతున్నాయని, ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో భూసేకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల వరకు వ్యయం అయ్యే అవకాశం ఉందన్నారు.

అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని రంగారెడ్డి జిల్లా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఈ ప్రాంత అభివృద్ధికి రహదారి అనుసంధానం అత్యంత కీలకమని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృషితో ఈ ప్రాంతానికి కేంద్ర నిధుల ద్వారా రూ.100 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరైనట్లు తెలిపారు. గతంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందకపోవడం వల్ల కొన్ని రహదారి పనులు ఆలస్యమైన విషయం వాస్తవమేనని అంగీకరించిన మంత్రి, ఇకపై అలాంటి పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంగర, రావిరాల, తిమ్మాపూర్, లాచునూరు, అవరమియగూడెం తదితర ప్రాంతాలకు సంబంధించిన అన్ని రహదారి నిర్మాణ పనులను తక్షణమే సమీక్షించి, రాబోయే కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రంగారెడ్డి జిల్లా, ముఖ్యంగా కందుకూరు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాయని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.చంద్రారెడ్డి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత తెలంగాణే లక్ష్యం

మంత్రి దామోదర రాజనర్సింహ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** క్షయ రహిత తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. క్షయ వ్యాధి బాధితులకు ప్రభుత్వం అండగా ఉన్నదని, నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. 'దేశంలో క్షయ, మాతశిశు సంరక్షణ, నివారణ కార్యక్రమాల'పై అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులతో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగణ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయం నుంచి మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. క్షయ నిర్ధారణ పరీక్షలు (ఎక్స్ రే, తెమడ పరీక్షలు) అనుమానితులందరికీ నిర్వహించాలని కేంద్ర మంత్రి జెపి నడ్డా సూచించారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలలో వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్సతో పాటు పౌష్టికాహారం అందించేందుకు ప్రతి నెలా నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఒక వెయ్యి రూపాయలను అందించాలన్నారు. దీనిపై మంత్రి దామోదర రాజనర్సింహ స్పందిస్తూ క్షయ వ్యాధి రహిత తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామ న్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2492 గ్రామాలలో హెల్త్ స్క్రీనింగ్ లను నిర్వహిస్తున్నామన్నారు. ఆర్‌బిఎస్‌కె బృందాల ద్వారా 0 18 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామన్నారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలలో భాగంగా హై రిస్క్ ప్రెగ్‌నెన్సీ లను ముందే గుర్తించి, గర్భిణీ స్త్రీలకు బర్త్ ప్లానింగ్ కోసం కావాల్సిన సదుపాయాలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచామని వివరించారు. జన్యుపరమైన రుగ్మతలు (సికిల్ సెల్, తలసేమియా) ముందుగానే గుర్తించేందుకు ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రెగ్‌నెన్సీ సమయంలో వచ్చే హైపర్ టెన్షన్, డయాబెటిస్, థైరాయిడ్ లాంటి వాటిని గుర్తించేందుకు హెల్త్ స్క్రీనింగ్, హెల్త్ చెక్ అప్, ట్రీట్‌మెంట్ చేస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. క్రిస్టియానా జెడ్ చొంగ్తు, కుటుంబ సంక్షేమ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, టిబి నియంత్రణ జెడి రాజేశం పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

పాలన కేంద్రాలను ప్రతి తల్లి సద్వినియోగం చేసుకోవాలి


మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క




**ప్రజాపక్షం/హైదరాబాద్ సిటీ :** పాలన కేంద్రాలను ప్రతి తల్లి సద్వినియోగం చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని రక్షాపురం అరుంధతి నగర్‌లో ఏర్పాటు చేసిన పాలన అంగన్‌వాడీ కమ్ క్రచ్ కేంద్రాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ అనితారామచంద్రన్‌తో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. .ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌బిఐ ఫౌండేషన్ మద్ధతుతో 'ఎస్‌బిఐఎఫ్ ముస్కాన్, ప్రొవైడింగ్ చైల్డ్ హుడ్ కేర్ త్రూ మోడల్ అంగన్‌వాడీ కమ్ క్రచెస్' ప్రాజెక్టు కింద ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరి ఆర్థికంగా ఎదగాలన్నారు. పట్టణ ప్రాంతాలు, శ్రామిక కుటుంబాలు అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు పాలన కేంద్రాలు ఎంతో ఉపయోగకరమన్నారు. పిల్లల సంరక్షణ బాధ్యతల కారణంగా అనేక మంది మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆమె చెప్పారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించేందుకు సురక్షితమైన, నాణ్యమైన అందుబాటులో ఉన్న శిశు సంరక్షణ సేవలను పాలన కేంద్రాలు అందిస్తున్నాయని ఆమె తెలిపారు. ఏడు నెలల వయసు నుండి మూడు సంవత్సరాల వయసు గల పిల్లలను పాలన కేంద్రాలలో చేర్చుకోవచ్చన్నారు. మూడు సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత అదే పిల్లలు అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా నిరంతర విద్య, అభివృద్ధి సేవలను పొందవచ్చన్నారు. శిశువు జీవితంలో తొలి వెయ్యి రోజులు శారీరక, మానసిక,మేధో వికాసానికి అత్యంత కీలకమని చెప్పారు. ఈదశలో పోషకాహారం, ఆరోగ్య పర్యవేక్షణ, ప్రేరణాత్మక అభ్యాసం, సమగ్ర సంరక్షణ అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రత్యూష్ మల్హోత్రా, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాజారామ్ చవాన్, మోబైల్ క్రెచెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరశ్రీ ఘోష్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణలో పారదర్శకత కీలకం

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారత ఎన్నికల సంఘం నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం ఈ నెల 25 నుండి రాష్ట్రంలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి జరిపిన ఈ సమావేశంలో సుదర్శన్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓలు), బూత్ స్థాయి ఏజెంట్లు (బిఎల్‌ఎలు) స్వచ్ఛంద కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. అలాగే గణన ఫారం (ఈఎఫ్) పంపిణీ, సేకరణ, డేటా అప్లో బిఎల్‌ఓలకు సమగ్ర శిక్షణ అందించాలని నిర్దేశించారు. క్షేత్ర స్థాయిలో కనీసం వారానికి ఒకసారి సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ఎఫ్ఎక్యూలు, కరపత్రాలు, స్థానిక అవగాహన కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని దిశనిర్థేశం చేశారు. స0ర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు, గ్రామ పంచాయతీలు, ఇతర భాగస్వామ్య వర్గాలను భాగస్వాములను చేయాలని కూడా స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిహెచ్‌ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జిల్లాల కలెక్టర్లు, సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు నాటికి మొదటి విడత 'ఇందిరమ్మ ఇండ్ల' నిర్మాణాలు పూర్తవ్వాలి

హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి.గౌతం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో మొదటి విడత 'ఇందిరమ్మ ఇండ్ల' నిర్మాణాలు సెప్టెంబర్ నాటికి పూర్తి కావాలని గృహ నిర్మాణ సంస్థ ఎం.డి వి.పి.గౌతం ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లాల ప్రాజెక్టు డైరక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో గ్రామ సమాఖ్యలతో సమన్వయం చేసుకోవాలని, పూర్తి పారదర్శకంగా వివరాలను సేకరించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నుంచి శుక్రవారం జిల్లాల ప్రాజెక్టు డైరక్టర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, ఎఇలతో వి.పి గౌతం శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో లక్ష ఇండ్ల గృహ ప్రవేశాలు జరిగేలా కృషి చేయాలని, ఇందుకు ఎఇలు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ, లబ్ధిదారులు ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ఆయా కాలనీల్లోనే (ఎక్కువ ఇండ్లు ఉన్న ప్రాంతాల్లో) గృహ నిర్మాణ శాఖ ఎఇల కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పనులన్నీ యుద్ధప్రాతిపదికిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు, గ్రామాల్లో గుడిసెల్లో నివస్తున్న వారి వివరాలను సమగ్రంగా సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయకుమార్, జనరల్ మేనేజర్లు మమత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 40 శాతం సబ్సిడీతో లోడర్, ఎక్సవేటర్ యంత్రాలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆధునిక వ్యవసాయంలో యాంత్రీకరణకు అత్యంత ప్రాధాన్యత ఉందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మాదాపూర్ హైటెక్స్‌లో జరుగుతున్న 'ఎర్త్‌కాన్ ఎక్స్‌పో–2026'ను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎక్స్‌సిఎ సంస్థ ప్రదర్శించిన మినీ లోడర్, ఎక్సవేటర్ యంత్రాల పనితీరును పరిశీలించారు. వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించడానికి, తక్కువ సమయంలో పనులు పూర్తి చేయడానికి ఈ పోర్టబుల్ యంత్రాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని మంత్రి తెలిపారు. ఈ యంత్రాలను ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో చేర్చి, రైతులకు 40 శాతం సబ్సిడీతో అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. భవిష్యత్ అవసరాల కోసం 1.5 టన్నుల సామర్థ్యం గల 'మినీ హైడ్రాలిక్ ఎక్సవేటర్ ఈవి మోడల్'ను 2027 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. వినియోగదారుల కోసం డెమో జోన్లు ఏర్పాటు చేయాలని, అలాగే స్థానిక యువతకు ఆపరేటర్లుగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఎక్స్‌సిఎ సంస్థకు సూచించారు.ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న ఈ యంత్రాలకు ప్రత్యామ్నాయంగా 6 నుండి 7 గంటల పాటు పనిచేసే బ్యాటరీ నమూనాలను త్వరలోనే మార్కెట్లోకి తెస్తామని సంస్థ ప్రతినిధులు మంత్రికి తెలిపారు.

# నీట్ రీ-ఎగ్జామ్ అభ్యర్థులకు ఆర్‌టిసి ఉచిత బస్సు ప్రయాణం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశవ్యాప్తంగా ఈనెల 21న నిర్వహించనున్న నీట్ (నీట్) రీఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్‌ఆర్‌టిసి) ప్రత్యేక సౌకర్యాన్ని ప్రకటించింది. పరీక్షకు వెళ్లే విద్యార్థులు తమ హాల్‌టికెట్‌ను చూపించి ఇంటి నుంచి పరీక్షా కేంద్రానికి, తిరిగి ఇంటికి ఉచితంగా ప్రయాణించవచ్చని సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఎసి సర్వీసులు మినహా సంస్థకు చెందిన అన్ని బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈసారి సుమారు 73 వేల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్న నేపథ్యంలో, పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ఆయా మార్గాల్లో అదనపు బస్సులను నడిపేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జూన్ 21న తొలి సర్వీసు నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఈ సదుపాయం అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణానికి సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే టిజిఎస్‌ఆర్‌టిసి కాల్ సెంటర్ నంబర్లు 0402345 0033, 6815 3333లను సంప్రదించాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ముందస్తు ప్రణాళికతో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరుతూ, నీట్ రీఎగ్జామ్‌కు హాజరయ్యే విద్యార్థులందరికీ వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉన్నత విద్యలో తెలంగాణ దేశానికి ఆదర్శమవ్వాలి: గవర్నర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉన్నత విద్యలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలువాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను '2026–27' విద్యా సంవత్సరం నుంచి అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అమలు చేయాలని గవర్నర్, రాష్ట్ర విశ్వవిద్యాలయాల చాన్స్‌లర్ శివ ప్రతాప్ శుక్లా రాష్ట్ర ఉన్నత విద్యామండలిని సూచించారు. హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గవర్నర్‌తో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి ప్రతిపాదించిన వినూత్న విద్యా కార్యక్రమాలు, వాటి అమలు తదితర అంశాలను ఆయన గవర్నర్‌కు వివరించారు. జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఇపి 2020)తో పాటు అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు వివరించారు.



ఈ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలతో కూడిన మానవ వనరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్యా మండలి కార్యక్రమాలు కీలక పాత్రను పోషిస్తాయన్నారు.

# పాస్‌పోర్ట్ సేవల్లో దేశానికే ఆదర్శంగా తెలంగాణ పోలీస్

జాతీయస్థాయి ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్న డిజిపి సివి ఆనంద్

వెరిఫాస్ట్ టెక్నాలజీతో 5-7 రోజుల్లోనే ధృవీకరణ పూర్తి..

ఏడోసారి జాతీయ గుర్తింపు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పౌరులకు వేగవంతమైన, పారదర్శకమైన పాస్‌పోర్ట్ ధృవీకరణ సేవలు అందిస్తూ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పోలీస్‌కు కేంద్ర విదేశాంగ శాఖ ప్రతిష్ఠాత్మక 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు ఫర్ స్టేట్ పోలీస్'ను ప్రదానం చేసింది. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఈ గౌరవం లభించింది.

న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో జూన్ 17 నుంచి 19 వరకు నిర్వహించిన 'పాస్‌పోర్ట్ సేవా దివస్' వేడుకలు, పాస్‌పోర్ట్ అధికారుల సదస్సులో కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా తెలంగాణ డిజిపి సివి ఆనంద్ ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా డిజిపి సివి ఆనంద్ మాట్లాడుతూ పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియలో పోలీస్ వెరిఫికేషన్ కీలక భాగమని, సాంకేతికత ఆధారిత వ్యవస్థ, క్షేత్రస్థాయి సమన్వయం, ప్రజాకేంద్రిత విధానాల వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొన్నారు.

**5 నుంచి 7 రోజుల్లోనే వెరిఫికేషన్ పూర్తి..**

2025–26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ పోలీసులకు మొత్తం 8,67,741 పాస్‌పోర్ట్ దరఖాస్తులు అందగా, వాటిలో 8,67,452 దరఖాస్తులను (99 శాతం) కేవలం 5 నుంచి 7 రోజుల్లోనే పరిశీలించి క్లియర్ చేశారు. అంతకు ముందు 2024–25లో 8,06,684 దరఖాస్తులను ఏడు రోజులలోపే పూర్తి చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.

**'వెరిఫాస్ట్'తో సాంకేతిక విప్లవం..**

సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా 2013–16 మధ్య పనిచేసిన సివి ఆనంద్ 2014లో 'వెరిఫాస్ట్' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసి ప్రవేశపెట్టగా, 2015 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తీసుకొచ్చారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా మ్యాచింగ్ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే ఈ వ్యవస్థ ద్వారా సిసిటిఎన్ఎస్, పాత పాస్‌పోర్ట్ రికార్డులు, ఇతర డేటాబేస్‌లతో వివరాలను సరిపోల్చి అనుమానాస్పద దరఖాస్తులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులను వేగంగా గుర్తించే అవకాశం కలుగుతోంది. ఆండ్రాయిడ్ ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉన్న ఈ వ్యవస్థ ద్వారా దరఖాస్తుదారులకు సకాలంలో సమాచారం అందుతోంది. భవిష్యత్తులో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌కు సంబంధించిన అపాయింట్‌మెంట్లను పౌరులే తమకు అనుకూల సమయానికి షెడ్యూల్ చేసుకునే సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు.

**ఏడోసారి జాతీయ గుర్తింపు..**

2015 నుంచి ఇప్పటివరకు పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ సేవల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు తెలంగాణ పోలీస్‌కు ఇది ఏడో జాతీయ స్థాయి గుర్తింపు కావడం విశేషం. ప్రజాసేవ, సాంకేతిక సంస్కరణలు, వృత్తి నైపుణ్యంతో దేశంలోనే అత్యుత్తమ పోలీసు వ్యవస్థల్లో ఒకటిగా తెలంగాణ పోలీస్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.

# న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వినతి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'స్వచ్ఛ ఆటో' సేకరించే కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి. రామారావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసంలో కెటిఆర్‌ను స్వచ్ఛ ఆటో రిక్షా టిప్పర్ కార్మిక యూనియన్ శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గత 30 సంవత్సరాలుగా నగర పారిశుద్ధ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న 20 వేల మంది ఆటో టిప్పర్ కార్మికుల కష్టాలను వారు వివరించారు. తమకు న్యాయమైన డిమాండ్లకు మద్దతు ఇవ్వాలని కోరారు. తమకు గౌరవం, అధికారిక గుర్తింపుతో పాటు ప్రతి కార్మికునికి తప్పనిసరిగా జీవిత బీమా, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో మహిళా కార్మికులకు కనీస వసతులు, మరుగదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పారిశుధ్య కార్మికులకు ఎవ్వరూ ఇళ్లు అద్దెకు ఇవ్వడం లేదని, అందుకే అర్హులైన ఆటో టిప్పర్ కార్మికులందరికి డబుల్ బెడ్ రూము ఇండ్లను మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## ఇడి అప్పీలు కొట్టివేత

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వాన్‌పిక్ కేసులో జగన్, ఆయన గ్రూపు కంపెనీలు, నిమ్మగడ్డ ప్రసాద్ గ్రూపుకు చెందిన ఆస్తుల జప్తును రద్దు చేస్తూ అప్పీలెట్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఇడి దాఖలు చేసిన తొమ్మిది అప్పీల్స్‌ను హైకోర్టు కొట్టివేసింది. జస్టిస్ పి.శ్యాంకోశీ, జస్టిస్ సుద్దాల చలపతిరావు ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. రూ.538.31 కోట్ల విలువైన జగన్ గ్రూపు ఆస్తులు, రూ.325.02 కోట్ల విలువైన నిమ్మగడ్డ ప్రసాద్ గ్రూపు ఆస్తుల జప్తు చెల్లదని ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం అవసరం లేదని హైకోర్టు పేర్కొంది.

## మరణించినవారికీ హక్కులు: హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తాకట్టు భూమిలో ఉన్న సమాధులను తరలించాలని కోరుతూ ఐడీబీఐ బ్యాంకు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. జీవించి ఉన్నవారితో సమానంగా మరణించినవారికీ హక్కులుంటాయని జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాదర్‌గుల్‌లో తాకట్టు భూమిని వేలం వేసిన తర్వాత అక్కడి సమాధులను తరలించాలని బ్యాంకు కోరగా, దీనిపై పోలీసు శాఖ, జీహెచ్‌ఎంసీ వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను జూలై 1కి వాయిదా వేశారు.

## కనీస వేతనాల ఉత్తర్వులపై సమీక్షకు అనుమతి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కనీస వేతనాల చట్టం1948 స్థానంలో వేతనాల కోడ్ 2019 అమల్లోకి వచ్చిన నేపథ్యంలో గతంలో గెజిట్ ప్రచురణపై ఇచ్చిన ఉత్తర్వులను సమీక్షించేందుకు హైకోర్టు అనుమతించింది. గెజిట్‌లను నాలుగు వారాల్లో ప్రచురించాలన్న ఆదేశాలపై ప్రభుత్వం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను జస్టిస్ నగేశ్ భీమపాక అనుమతించారు. అదే సమయంలో ఆ ఉత్తర్వుల అమలు జరగలేదంటూ కార్మిక సంఘం దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను కొట్టివేశారు.

